శ్రీశైలంయాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కొంపల్లి కమిషనర్ శ్రీహరి, ఉద్యోగులు



ఘనంగా సన్న శ్రీశైలంయాదవ్

జన్మదిన వేడుకలు



శ్రీశైలంయాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి



అభిమానుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న మున్సిపల్ శ్రీశైలంయాదవ్

కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయన నివాసంలో జరిగిన వేడుకలకు ఎమ్మెల్యేలు వివేకానంద, మల్లారెడ్డి హాజరయ్యారు. అనంతరం కమ్యూనిటీ హాల్‌లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అంతకుముందు కొంపల్లి మున్సిపల్ సిబ్బంది, కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు బొకేలు, శాలువాలతో సత్కరించి, కేక్‌లు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

– కుత్బుల్లాపూర్



శ్రీశైలంగౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

మారనున్న జంక్షన్ల రూపురేఖలు



ఇటీవలే పనులు పూర్తి చేసుకున్న ఐడీపీఎల్ క్రాస్ రోడ్ జంక్షన్ (ఫైల్)

జగద్గిరిగుట్ట: జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రధాన జంక్షన్లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇప్పటికే కొన్ని జంక్షన్లను అభివృద్ధి చేశారు. ఇప్పుడు మరిన్నీ జంక్షన్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నారు. గ్రేటర్‌లో దాదాపు అన్ని సర్కిల్ ఆఫీస్‌ల నుంచి ప్రతిపాదనలు కోరారు. ఈ మేరకు కూకట్‌పల్లి జోనల్ కార్యాలయానికి సంబంధించిన గాజులరామారం, కుత్బుల్లాపూర్ సర్కిల్‌లలో 2 జంక్షన్ల చొప్పున మొత్తం 4జంక్షన్ల అభివృద్ధికి సుమారు రూ.6కోట్లతో ప్రతిపాదనలు పంపారు. ఇప్పటికే ఐడీపీఎల్ క్రాస్‌రోడ్ జంక్షన్ అభివృద్ధి చేయడం.. ఇప్పుడు త్వరలో ఈ జంక్షన్లు కూడా ప్రారంభం కానుండడంతో ఇటు పాదచారులు, వాహనాదారులకు కొంత ఉపశమనమని చెప్పవచ్చు.

◆ **త్వరలో ప్రారంభం కానున్న జంక్షన్లు...**

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని షాపూర్‌నగర్‌లోని రంగా భుజంగా సినిమా హాల్ వద్ద జంక్షన్‌ను సుమారు రూ.72లక్షలతో కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం సమీపంలోని జంక్షన్‌ను సుమారు 1 కోటి 90 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయనున్నారు. గాజులరామారం సర్కిల్ పరిధిలోని చిత్తారమ్మ టెంపుల్ జమీపంలోని గాజులరామారం జంక్షన్‌ను 1 కోటి 30 లక్షల రూపాయలతో ఉషోదయ టవర్స్ సమీపంలోని షాపూర్‌నగర్ జంక్షన్‌ను 1 కోటి 60లక్షల రూపాయలతో అభివృద్ధి చేయనున్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ అనుగుణంగా జంక్షన్లు అభివృద్ధి చేయడం ట్రాఫిక్ సమస్య కూడా తగ్గవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.



చిత్తారమ్మ టెంపుల్ సమీపంలోని గాజులరామారం జంక్షన్‌లో ప్రారంభంకానున్న పనులు (ఫైల్)

మర్యాదపూర్వక కలయిక



ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన ఎస్సార్‌నాయక్ నగర్ నూతన కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్: సంక్షేమ సంఘాలు కాలనీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సుబాష్‌నగర్ డివిజన్ ఎస్సార్ నాయక్‌నగర్ నూతన కమిటీ సభ్యులు గురువారం అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పేట్‌బషీరాబాద్‌లోని కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. స్థానికంగా ఏ సమస్య నెలకొన్నా తన దృష్టికి తీసుకు రావాలన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కాలనీ అభివృద్ధి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. కాలనీ అభివద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కాలనీ కమిటీ సభ్యులతో పాటు సీనియర్ సిటిజన్లు ఉన్నారు.

పార్కు స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలి



కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఆకుల సతీష్

నిజాంపేట్: ప్రభుత్వ స్థలాలు, పార్కులను పరిరక్షించడంలో కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని సాయికృష్ణ పార్కు స్థలం కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ చిట్ల దివాకర్‌తో కలిసి ఆయన కమిషనర్ రామకృష్ణరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్కును కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని అన్నారు. నాలుగేళ్లుగా లక్షలాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచిన పార్కును కాపాడాలన్నారు. కబ్జాకు యత్నిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. బీజేపీ కార్పొరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా కాకతీయ పాఠశాల వార్షికోత్సవం



వెంకట్‌రెడ్డిని మెమెంటోతో సత్కరిస్తున్న డైరెక్టర్ రామలక్ష్మారెడ్డి

కుత్బుల్లాపూర్: విద్యార్థులను తీర్చిదిద్దడంలో... వారి భవిష్యత్‌కు పునాదులు వేయడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైనదని కాకతీయ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ వైస్‌చైర్మన్ ఎస్.వెంకట్‌రెడ్డి అన్నారు. గాజులరామారంలోని కాకతీయ పాఠశాల వార్షికోత్సవం బుధవారం సత్యగారి ఫంక్షన్‌హాల్‌లో జరిగింది.ఈ వేడుకలో డైరెక్టర్ రామలక్ష్మారెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు ఆలియా పర్వీన్,ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ న్యాయవాది ఉప్పల అనిల్‌కుమార్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత



అక్రమ నిర్మాణాలను కూల్చి వేస్తున్న దృశ్యం..

దుండిగల్: ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలను మండల రెవెన్యూ అధికారులు కూల్చి వేశారు. గండిమైసమ్మ–దుండిగల్ మండల పరిధి చర్చిగాగిల్లాపూర్‌లోని సర్వే నెంబరు 214లో అక్రమ నిర్మాణాలు వెలిశాయని మండల అధికారులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే తహసీల్దార్ సయ్యద్ మతీన్ ఆక్రమణలను కూల్చి వేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. మండల రెవెన్యూ సిబ్బంది ఒక గది, మూడు బేస్‌మెంట్లతో పాటు రెండు కాంపౌండ్ వాల్‌లను నేలమట్టం చేశారు. మరోసారి ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని మతీన్ హెచ్చరించారు.

కార్మికుల శ్రేయస్సు కోసమే పనిచేస్తా



పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడుతున్న కార్మిక నేత చింతల నాగరాజు

కుత్బుల్లాపూర్: కార్మికుల శ్రేయస్సు కోసమే పని చేస్తానని కార్మిక నేత చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని థర్మో కేబుల్ కంపెనీ యాజమాన్యంతో గురువారం సమావేశమయ్యారు. ఏప్రిల్ నెలలో అగ్రిమెంటు ఉన్న నేపథ్యంలో పరిశ్రమ వైస్‌ప్రెసిడెంట్ అగర్వాల్, డైరెక్టర్ రమేష్ వర్మ, హెచ్ఆర్ హెడ్ మనోహర్ హెగ్డేలతో మాట్లాడారు. ఈ సందర్భంగా చింతల నాగరాజు మాట్లాడుతూ.. ఈ అగ్రిమెంట్ జీడిమెట్ల పారిశ్రామికవాడలో ఏ కంపెనీలో చేయనంత అగ్రిమెంట్ చేయిస్తానన్నారు. ఈ అగ్రిమెంటు రికార్డ్ స్థాయిలో ఉంటుందన్నారు. 240 రోజులు పని చేసిన కాంట్రాక్ట్ కార్మికులను తప్పనిసరిగా పర్మినెంట్ చేయిస్తానని తెలిపారు. హెల్త్‌కార్డుల పరిమితిని పెంచాలన్నారు. అగ్రిమెంట్‌కు యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ వైస్‌ప్రెసిడెంట్ ఫిలిప్స్, జనరల్ సెక్రటరీ జి.వెంకట్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసి విన్నవిస్తున్న ప్రజాప్రతినిధులు

కుత్బుల్లాపూర్: స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల నేతలు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఫోన్‌లు చేసి ఆదేశించారు.

రాజీవ్‌గృహకల్పలోని సమస్యలను పరిష్కరించాలి



నిజాంపేట్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని నిజాంపేట్ కార్పొరేషన్ ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నిజాంపేట్ రాజీవ్‌గృహకల్పలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని గురువారం కాలనీ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. దీనిపై ఆయన స్పందిస్తూ సంబంధిత అధికారులకు సమస్యలను వివరించి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మోహితుద్దీన్, శ్రీనివాస్, గౌస్, అబ్దుల్ సత్తార్, ముక్తార్ తదితరుల ఉన్నారు.

మండల సర్వేయర్ల బదిలీ

దుండిగల్: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో పలువురు మండల సర్వేయర్లను బదిలీ చేస్తు జిల్లా కలెక్టర్ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని మూడు మండలాల సర్వేయర్లు బదిలీ అయ్యారు. బాచుపల్లి మండల సర్వేయర్ వెంకన్న ఉప్పల్ మండలానికి బదిలీ కాగా ఆయన స్థానంలో ఉప్పల్ మండల సర్వేయర్ సదానందం ఇక్కడికి వచ్చారు. కుత్బుల్లాపూర్ మండల సర్వేయర్ జగదీశ్వర్ కాప్రా మండలానికి బదిలీ కాగా ఆయన స్థానంలో కీసర మండల సర్వేయర్ కె.శ్రీనివాస్ ఇక్కడికి వచ్చారు. గండిమైసమ్మ- దుండిగల్ మండల సర్వేయర్ సునీత కీసర మండలానికి బదిలీ కాగా ఆమె స్థానంలో జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎం.రూప ఇక్కడికి వచ్చారు. మరో రెండు రోజుల్లో వీరు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

ఆహ్వానం



మేయర్ నీలారెడ్డిని వార్షికోత్సవానికి ఆహ్వానిస్తున్న స్ప్రింగ్ ఫీల్డ్ కాలనీవాసులు

నిజాంపేట్: బాచుపల్లి స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీలో జరిగే శ్రీవెంకటేశ్వర, సీతారామ, గణపతి, శివాలయ ప్రథమ వార్షికోత్సవానికి హాజరుకావాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొలన్ సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు గురువారం మేయర్ నీలారెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుకాలనీ ప్రెసిడెంట్ మారుతిసాగర్, స్ప్రింగ్ విల్లే కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రాండ్ పేరెంట్స్ డే

కుత్బుల్లాపూర్: చింతల్ వెంకటేశ్వరనగర్‌లోని బచ్‌పన్ ప్లేస్కూల్‌లో గురువారం గ్రాండ్ పేరెంట్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ, ఎల్‌కేజీ విద్యార్థులు ఫ్యాషన్ షో, గ్రాండ్ పేరెంట్స్ రాంప్ వ్యాక్‌తో సందడి చేశారు. అనంతరం పాఠశాల చైర్మన్ కోటిరెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో మానవ సంబంధాలు దెబ్బతిన్నాయని అన్నారు. చాలా మంది తమ తల్లిదండ్రులను ఓల్డేజ్ హోమ్‌లలో ఉంచడంతో చిన్నారులు తాత, నాయిలమ్మల ప్రేమానురాగాలకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. మానవ సంబంధాలను పెంపొందించేందుకు గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్: సూరారం వెంకట్‌రామ్‌నగర్‌లోని బచ్‌పన్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని బచ్‌పన్ స్కూల్ అకడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలు బచ్‌పన్ పాఠశాల యాజమాన్యం నిర్వహించిన పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డైరెక్టర్ పైనం వేణుమాధవ్, ప్రిన్సిపాల్ సరిత తదితరులు పాల్గొన్నారు.



మెరుగైన వసతుల కల్పనకు కృషి



తాగునీటి పైపులైన్ పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్

నిజాంపేట్: ప్రజలకు మెరుగైన వసతులు కల్పించే దిశగా పని చేస్తున్నామని నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ 28, 30 డివిజన్ల పరిధిలో హెచ్ఎండబ్ల్యూఎస్, మెగా ఓఆర్ఆర్ ఫేజ్–2 ఆధ్వర్యంలో రూ.10లక్షల నిధులతో చేపడుతున్న తాగునీటి పైపులైన్ పనులను గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. నూతన పైపులైన్‌తో 28, 30 డివిజన్లలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి నోచుకుంటుందన్నారు. ఈ వేసవిలో కార్పొరేషన్ ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. హెచ్ఎండబ్ల్యూఎస్ లైన్‌మెన్‌లు సమరసింహారెడ్డి, మేకల బాలకృష్ణ, మున్సిపల్ ఇంజినీర్ రవి, కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు.

ఆత్మవిశ్వాసం పెంచుకుంటే ఏదైనా సాధించవచ్చు



టెన్త్ విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కరస్పాండెంట్లు

కుత్బుల్లాపూర్: చదువుపట్ల గౌరవం పెంచుకుంటే శ్రద్ధ దానంతట అదే వస్తుందని... తద్వారా పోటీ పరీక్షలను తేలికగా ఎదుర్కొనవచ్చని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ వేణు కల్యాణ్ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో కేరీర్ పాయింట్ జూనియర్ కళాశాల సౌజన్యంతో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు చింతల మహేష్‌కుమార్, స్పీకర్ వేణు కల్యాణ్‌లు మాట్లాడారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసం పెంచుకుంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఒత్తిడికి గురికాకుండా జవాబులు రాయాలని సూచించారు. అనంతరం కార్యదర్శి రవికుమార్ కోశాధికారి గోవర్ధన్ రెడ్డి విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి తగ్గించుకోవడానికి కావాల్సిన విలువైన సూచనలు చేశారు. సుమారు 2000కు పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ హెల్త్ డైరెక్టర్ అక్రమాలపై విచారణ చేయించాలి

పంజగుట్ట: తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ గత హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు వలంటరీ రిటైర్డ్‌మెంట్ అంగీకరించకుండా అతను చేసిన అక్రమాలపై విచారణ చేసి దోచుకున్న సొమ్మును జప్తు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యూనియన్ జేఏసీ డిమాండ్ చేసింది. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్, దళిత, మాదిగ చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూసపాటి శ్రీనివాస్ మాదిగ, బీసీ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎస్.కె. ప్రసన్న మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన బీఆర్ఎస్ కార్యకర్తలా పనిచేశారని ఆరోపించారు.

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

సీజీఎం సాయిబాబా



సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్‌లో నూతన ఫీడర్‌ను ప్రారంభిస్తున్న సీజీఎం సాయిబాబా

కుత్బుల్లాపూర్: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ నిరంతరం పనిచేస్తుందని సీజీఎం సాయిబాబా అన్నారు. వెన్నెలగడ్డ–సుభాష్‌నగర్ సబ్‌స్టేషన్‌లో సుమారు రూ.30 లక్షలతో కొత్తగా ఏర్పాటు చేసిన ఫీడర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆయా కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు.

◆ సుభాష్ నగర్ సబ్‌స్టేషన్‌లో గతంలో ఒక ఫీడర్‌తో వివిధ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా జరుగుతూ వచ్చేది. దానికి అదనంగా మరొకటి కొత్త ఫీడర్‌ను ఏర్పాటు చేశారు.

◆ ఈ ఫీడర్ ఏర్పాటు చేయడం వల్ల జయరాం నగర్, శ్రీకృష్ణ నగర్, బౌద్ధనగర్, గణేష్‌కాలనీ, చర్మాస్ ఇండస్ట్రీ ఏరియా, జేకేనగర్, మహానగర్ ప్రాంతాల్లో ఉన్న మొత్తం 48కనెక్షన్లకు ఈ ఫీడర్‌ను అనుసంధానం చేసి విద్యుత్ అందిస్తున్నారు.

◆ కొత్తగా ఏర్పడ్డ ఫీడర్‌కు మొత్తం 82 ట్రాన్స్‌ఫార్మర్లు ఉండగా గతంలో 170 యాంప్స్ ద్వారా విద్యుత్ సరఫరా జరగగా ప్రస్తుతం 95 ఒక ఫీడర్ రెండో ఫీడర్‌కు 65 యాంప్స్ డివైడ్ చేసి సరఫరా చేస్తున్నారు.

◆ కొత్తగా ఏర్పాటు చేసిన ఈ ఫీడర్‌ను ఉన్నత అధికారులు ప్రారంభించగా మేడ్చల్ డివిజన్ ఎస్ఈ శ్రీరామ్ మోహన్, డీఈ శ్రీనాథ్‌రెడ్డి, ఏడీఈ సత్యనారాయణ, ఏఈ జ్ఞానేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోతూ పోతూ తింటాం..!

సమయానికి అడ్డాకు చేరుకోకపోతే పని దొరుకుతుందో లేదో అనే ఆందోళన నిత్యం అడ్డా కూలీల్లో ఉంటుంది. తెల్లవారుజామునే లేచి ఇంట్లో పనులు ముగించుకుని పిల్లలను బడికి పంపించి అడ్డా వద్దకు చేరుకుంటారు. అప్పుడప్పుడు వారికి ఇంట్లో ఆలస్యం అవుతూ ఉంటుంది. అయినా సమయానికి అడ్డాకు చేరుకుంటారు. కారణం ఇంటి దగ్గర తినకుండా ఇలా అడ్డాకు వెళ్లే సమయంలో తింటారు. ఇల్లు గడవాలంటే ఇవ్వన్నీ తప్పవు కదా!

– జగద్గిరిగుట్ట



కూలీకి వెళ్తూ వెంట తెచ్చుకున్న ఆహారాన్ని ఆటోలోనే తింటున్న కూలీలు